ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 26.03.2026 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా టిమ్స్ ఆస్పత్రులను స్పెషలైజేషన్ హస్పటల్స్ గా మారుస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో వెల్లడించారు. విద్య, వైద్య రంగాల్లో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలుపుతామని అన్నారు.

2. దావోస్ పర్యటనల్లో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 2 లక్షల 19 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను సముపార్జించిందని సభలో మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

3. ఆంధ్రప్రదేశ్ లోని మార్కాపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

4. ప్రపంచస్థాయి సాంకేతిక విద్యాలయాలకు ప్రవేశపెట్టిన ర్యాంకింగ్ లలో హైదరాబాద్ ఐఐటీ 395వ స్థానంలో నిలిచింది.

**శాసనసభ సమావేశాలు**

తెలంగాణ శాసనసభ సమావేశాలు ఏడో రోజు కూడా వాడివేడిగా కొనసాగుతూన్నాయి. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా.. స్పీకర్ ముందుగా ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిల చెల్లింపులుపై ఇవాళ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యా, వైద్య రంగాల్లో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలుపుతామని అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయని సీఎం తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచామని తెలిపారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్ 1 అధికారులకు అప్పగిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్, అల్వాల్, ఎల్ బీ నగర్, సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రులను స్పెషలైజేషన్ ఆస్పత్రులుగా మారుస్తున్నామని, ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చే నిధులను ఈ ఆస్పత్రులకు కేటాయిస్తామని తెలిపారు. గోషామహల్ లో 30 ఎకరాల్లో 3 వేల కోట్లతో ఉస్మానియా కొత్త ఆస్పత్రిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

BYTE … CM REVANTH

DESK

**శ్రీధర్ బాబు**

దావోస్ పర్యటనల్లో రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 2 లక్షల 19 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను సముపార్జించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ రోజు శాసన సభలో దావోస్ పర్యటనలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై బీజేపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. మొత్తం 44 ఎంవోయూలను వివిధ కంపెనీలతో కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. ఆయా పెట్టుబడుల గ్రౌండింగ్ వివిధ దశల్లో ఉన్నాయని, ఫలితంగా కొత్తగా 68,150 మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని తెలిపారు. 2024లో రాష్ట్రానికి 40 వేల 232 కోట్ల రూపాయలు పెట్టుబడులు రాగా, 2025లో ఒక లక్ష 78 వేల 950 కోట్ల రూపాయలు కలుపుకుని మొత్తం 2 లక్షల 19 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. ఇక నిజామాబాద్ ఐటీ టవర్ మొత్తం 681 సీట్ల సామర్థ్యం ఉందని, ప్రస్తుతం అక్కడ 11 కంపెనీలు 276 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని మంత్రి శ్రీధర్ బాబు సభకు తెలిపారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు.

DESK

**వాకిటి శ్రీహరి**

రాష్ట్రంలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో చేపలు అందించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నామని శ్రీహరి తెలిపారు. మరో వైపు మైనార్టీల విద్యకు భారీగా నిధులు వెచ్చిస్తున్నట్లు మంత్రి అజారుద్దీన్ తెలిపారు. పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, మైనార్టీ, సంక్షేమ శాఖల పద్దులను శాసనసభ ఆమోదించింది.

DESK

**హరీష్ రావు**

హైదరాబాద్ లోని గన్‌పార్క్ వద్ద మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దగా చేస్తోందని హరీష్ రావు ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని వెంటనే అమలు చేయాలని .. రాష్ట్రంలోని బీసీ కార్పొరేషన్లను తక్షణమే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

DESK

**రోడ్డు ప్రమాదం**

ఆంధ్రప్రదేశ్ లోని మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి నెల్లూరు జిల్లా కలికిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

DESK

ప్రధానమంత్రి**, రేవంత్ రెడ్డి నివాళి**

ఆంధ్రప్రదేశ్లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది అత్యంత విషాదకరమన్నారు. క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 2 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో పలువురు మృతి చెందడం.. కొందరికి తీవ్ర గాయాలపాలవడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

DESK/NSD

**లోక్ అదాలత్**

ఈనెల 28 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా లోక్ అధాళత్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాల్లో లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా మాట్లాడుతూ… రాజి పడదగిన కేసులను గుర్తించి ఆయా కేసుల్లో ఉన్న ఇరు వర్గాల వారికి

అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోకుండా న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పోలీసులు, కోర్టు విధులు నిర్వహించే కాని స్టేబుళ్లు రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరు వర్గాలు రాజీపడేలా అవగాహన కల్పించాల న్నారు. తద్వారా బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లాలో కేసుల పరిష్కారం కోసం ఈనెల 28న నిర్వహించే లోక్ అదాలత్ విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఏ.వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా కేంద్రంలో తనతో పాటు మరో ఇద్దరు జడ్జిల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 3 బెంచీలు, సిర్పూర్ కోర్టులో ఒక బెంచ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

PTC, SURYAPET, RS, ASF

**శాతవాహన విశ్వవిద్యాలయం**

కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో "ట్రాన్స్ఫార్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఇన్ ది జర్నీ టూ వార్డ్స్ వికిసిత్ భారత్ 2047" అని అంశం మీద రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరు కాగా రెండవ రోజు సదస్సు కొనసాగుతుంది. ఈ సందర్భంగా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ డా. హరికాంత్ మాట్లాడుతూ భారత దేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఆర్థిక రంగంలో తీసుకరావాల్సిన పెనుమార్పులు ఈ సదస్సులో వివరించారు.

బైట్ ... డా. డి హరికాంత్

పిటిసి, కరీంనగర్

**శ్రీరామ నవమి – వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రేపు జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి మాట్లాడుతూ....

బైట్ ... ఈవో రమాదేవి

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**సూర్యాపేట జిల్లా కలెక్టర్**

రానున్న వేసవి కాలంలో గ్రామాలలో తాగు నీటి సమస్య రాకుండా చూడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరెంజ్, ఎల్లో, రెడ్ కేటగిరీలో ఉన్నా ఆవాసాల లో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యుమ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పిటిసి, సూర్యాపేట

**నిజామాబాద్ కలెక్టర్**

పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక ఇప్పించాలని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. వేసవిలో ఆవులు, గేదెల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం పాడి రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి టీకాలు వేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని, జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ ఒక్క పశువు మిగిలిపోకుండా టీకాలు వేయాలని సూచించారు. పశువైద్య బృందాలు గ్రామాలను సందర్శించే సమయంలో రైతులు, పశువుల యజమానులు వారికి సహకరించాలని కోరారు.

పిటిసి, నిజమాబాద్

**నిర్మల్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఎల్పిజి గ్యాస్, పెట్రోల్ డీజిల్ కు ఎలాంటి ఇబ్బందులు లేవని అందరికీ కావలసినంత అందుబాటులో ఉందని జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... అధికారి రాజేందర్, జిల్లా సివిల్ సప్లై

**పిటిసి, నిర్మల్**

**2K రన్ ర్యాలీ**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నేత్రదానం, శరీర అవయవాదానం పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని పెంచేందుకు బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2k రన్ ర్యాలీని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సమాజంలో తమ బాధ్యతగా అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేత్రదానం చేస్తే ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ దావ స్వాతి తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

పిటిసి, మంచిర్యాల

**హైదరాబాద్ ఐఐటీ**

సాంకేతిక విద్యాలయాల్లో ప్రపంచస్థాయి ర్యాంకింగ్‌లో హైదరాబాద్ ఐఐటీ 395వ స్థానంలో నిలిచింది. ఐఐటీ హైదరాబాద్ ఇంజనీరింగ్, టెక్నాలజీలో విభాగంలో పరిశోధనలకు, నూతన

సాంకేతిక ఆవిష్కరణలకు ఎంతో పురోగతి సాధించి గత ఏడాది కంటే వంద స్థానాలకు ఎగబాకి 395వ స్థానిన్ని దక్కించుకొంది.

పిటిసి, సంగారెడ్డి